## ప్రజల మాట ప్రగతి బాట

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం


బీఆర్ఎస్‌లో చేరిన ఆటో డ్రైవర్లతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


నిజాంపేట్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి


బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే వివేకానంద్


జగద్గిరిగుట్టలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ జగన్, తదితరులు


తెలుగుతల్లి నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


రోడామిస్త్రీనగర్‌లో ప్రచారంలో పాల్గొన్న సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ మక్సూద్ అలీ


వివేకానంద్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని బీఆర్ఎస్ నాయకులకు అందజేస్తున్న నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- భారీ మెజార్టీతో గెలిపిస్తామని పలు సంఘాల తీర్మానం


నిజాంపేట్ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్,నవంబర్4: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తున్న తనను మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్ఎంసీ) పరిధి,7,25,26, 28,30వ డివిజన్‌లలో శనివారం సాయంత్రం స్థానిక నేతలు ఏర్పాటు చేసిన 'ప్రజాఆశీర్వాద సభ'ల్లో ఆయన పాల్గొన్నారు. ఆయా డివిజన్‌లకు చెందిన సీనియర్ సిటిజన్స్‌తో పాటు యువకులు,మహిళలతో పాటు 28వ డివిజన్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు,కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్,ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ ఆగంపాండు,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయప్రసాద్,కొలన్ సునీల్‌రెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

**మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం**


దుండిగల్,నవంబర్4: ఎమ్మెల్యే వివేకానంద్‌ను ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్ఎంసీ) మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసీ అధ్యక్షుడు రంగరాయప్రసాద్ అన్నారు. నిజాంపేట్-బాచుపల్లి ప్రధానరహదారిలోని గాయత్రీటవర్స్ వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం వారు ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్,సీనియర్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి,వడ్ల నగేశ్‌చారీతో పాటు పలువురు కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గాజులరామారం సర్కిల్,జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని వివిధ బస్తీల్లో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొన్నారు.

గాజులరామారం సర్కిల్,చింతల్ డివిజన్ పరిధిలోని రోడామిస్త్రీనగర్-1,2లల్లో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు,ఉద్యమనేత మహ్మద్ మక్సూద్‌అలీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**సూరారం డివిజన్ పరిధిలో..**

జీడిమెట్ల, నవంబర్ 4 : సూరారం డివిజన్ పరిధిలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో శివాలయనగర్‌లోని అంబేద్కర్ భవన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు మద్దతుగా సూరారం, సుభాశ్‌నగర్ డివిజన్ కమిటీ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు ముకుందం , రవికుమార్, లావణ్య పాల్గొన్నారు.


సూరారంకాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సూరారం పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కే పూర్తి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు సిద్దిక్, సురేశ్, నేతి రాజా, సాయిబాబా, ముకుందం, రాజేశ్ సభ్యులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన ఆటోడ్రైవర్లు ..**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండిమైసమ్మ చౌరస్తాలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో 60 మంది ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మున్సిపల్ కౌన్సిలర్లు శంబీపూర్ కృష్ణ, సాయిలు యాదవ్, మహేందర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ రెడ్డి, మల్లేశ్ ముదిరాజ్, రవి యాదవ్, గణేశ్, వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**దూసుకుపోతున్న బీఆర్ఎస్ శ్రేణులు ..**

జీడిమెట్ల, నవంబర్ 4 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరం చేశారు. శనివారం సుభాశ్‌నగర్ డివిజన్ పరిధిలోని తెలుగు తల్లినగర్, సూరారం కాలనీ, చింతల్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్‌లో నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

# ముంపు సమస్య తీరింది

- కోట్లాది రూపాయలతో నాలాల నిర్మాణం
- ప్రతి బస్తీకి డ్రైనేజీల పునరుద్ధరణ


జీడిమెట్ల డివిజన్ ఎన్‌సీఎల్ కాలనీ మీదుగా పూర్తయిన ఫాక్స్‌సాగర్ కోల్ కాల్వ నిర్మాణం

దుండిగల్/కుత్బుల్లాపూర్/జీడిమెట్ల, నవంబర్4: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చినుకుపడిన ప్రతిసారి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యేవి. ఇండ్లలోకి నీరుచేరి నిత్యావసర సామగ్రి పూర్తిగా తడిసి ముద్దయ్యేది. రాత్రంతా నిద్రాహారాలు మానేసి గిన్నెలు, బకీట్లతో నీరు ఎత్తి పోసుకునేది. ఇదంతా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ముందు పరిస్థితి. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు,తదనంతరం జరిగిన సాధారణ ఎన్నికల్లో కేపీ వివేకానంద్ ఎమ్మెల్యేగా పగ్గాలు చేపట్టిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. విద్యావంతుడైన ఎమ్మెల్యే వివేకానంద్ తన ఆలోచనలకు పదును పెట్టి, ప్రత్యేక ప్రణాళికలు రచించి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. ప్రధానంగా ప్రతి కాలనీలో డ్రైనేజీలను పునరుద్ధరించాలని, డయాపైపులైన్‌తోనే సమస్య పరిష్కారం అవుతుందని నిర్ణయానికి వచ్చాడు. అనుకున్నదే తడవుగా ప్రతి కాలనీలో పాత డ్రైనేజీ లైన్‌ను తొలగించి కొత్తగా డయాపైపులైన్ వేయించడంతో కాలనీల్లో ముంపు సమస్య పరిష్కారం అయ్యింది.అంతే కాకుండా వరదనీటి కాలువలకు ఇరువైపులా వాల్స్ నిర్మించడంతో ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది.నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.80కోట్లతో ఎస్ఎన్‌డీపీ నాలానిర్మించి వరదనీటిని రోడ్లపైకి చేరకుండా చేశారు.

సుభాశ్‌నగర్ డివిజన్‌లోని ఫాక్స్‌సాగర్‌నాలా,కోల్ నాలా, కెమికల్ నాలాల పనులు రూ.109 కోట్లతో సాగుతున్నాయి.

సుభాశ్‌నగర్‌లో రూ.11 కోట్లతో నాలా పునర్నిర్మాణం చేపట్టంతో ముంపు సమస్య తీరింది.

రూ.14 కోట్లతో కుత్బుల్లాపూర్ నుంచి ఐడీపీఎల్ వరకు నాలాకు ఇరువైపుల వాల్స్ నిర్మించడంతో సమస్య తప్పింది.

రూ.80 కోట్లతో నిజాంపేట్ ఆచారిగుంట నుంచి బాట జంక్షన్ వరకు 1.5 కిలోమీటర్లు మేరకు నాలా నిర్మాణ పూర్తయ్యాయి.

కొంపల్లి మున్సిపల్ పరిధిలో రూ.13 కోట్లతో నాలా విస్తరణ పనులు కొనసాగుతున్నాయి.

కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో రూ.95 కోట్లతో నాలాల విస్తరణ పనులు చేపట్టారు.

నెలల తరబడి నీటిలో ఉండే కొంపల్లి ఉమామహేశ్వర కాలనీకి ఎమ్మెల్యే వివేకానంద్ శాశ్వత పరిష్కారం చూపారు.